



జ్ఞాన యోగం


విచారణ

వేదాంత రత్నాకరము










సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరామానుజాయ నమః

వేదాంతరత్నాకరము

శ్రీహరిహరదాసుండును శ్రీమద్రామభద్ర
పాదారవింద సేవా సక్తుండును, భాగవత
శిష్యుండును, కొత్త సుబ్బారాయుఁడుగారి
కుమారుండును నగు

కొత్త వీరభద్రయ్యగారిచే

వ్రాయఁబడి

చంద్రికా ముద్రాక్షరశాలయందు ముద్రింపించి
ప్రకటింపఁబడియె.

1919.

విజ్ఞాపన.

"ఎవ్వరుమీరు కాకిముఖ మెవ్వరన? హంసలమెందు
కేఁదురీ దవ్వున మానసంబునకు। దానివిశేషము
లేమిజెప్పుమా? మవ్వపుకాంచనాంబరము మౌక్తిక
ముల్ గలవన్న నత్తలో? అవియెఱుంగమన్న నహాహా
యని నవ్వె బకంబులన్నియున్" ॥

భారతీయులారా! భక్తాగ్రేసరులారా! సర్వోత్తమమైన సత్యమతమును దెలియకుండ నూరు సంవత్సరములు జీవించుటకు మారు సర్వోత్తమమైన తత్త్వమును దెలసి ఒక దినము జీవించి ఆ మరునాఁడే జచ్చినను ఉత్తమము. మంచి యుపాయముతో గూడుకొనిన శ్రేష్ఠమైన వాక్యములు బాలునిచేత బలుకబడినను గ్రహింపఁదగినవే యగును. మంచి ఉపాయముతోఁ గూడికొనక శ్రేష్ఠములుగాని యితర వాక్యములు చతుర్ముఖబ్రహ్మచేఁ జెప్పబడినను విడిచి పెట్ట తగినవే యగును. వాసుదేవుఁడు చిన్నవాఁడని వసుదేవుని గొల్చువా రెవరుందురు. మన భారతమాత ఆదినుం

డియు భక్తిజ్ఞాన వైరాగ్యములచే దులదూగుచుండి మధ్య శుష్కించియు మరల మొలక లెత్తుచున్నందుకు ధన్యులము. నేను విశేషముగా చదువరిని గాకున్నను విషయములలో నెల్ల ముఖ్యమై గొప్పదైన వేదాంత మును వ్రాయుటకు గొన్ని కారణము లున్నవనియే నానమ్మకము. అందు ఒకటి రెండు జెప్పెదను. అమా యకులగు వారికి వేదాంతము ఉపన్యశించెద మని మోసము జేసి వారివలన డబ్బుదిని వారికి ఏదో ఒకటి చెప్పి వారి మనస్సుల చెడగొట్టువారును, మంత్రోప దేశ మొనర్చెద మని ఏదో ఒక మంత్రమును జెవిలో గొణిగి మోసము జేయువారును వున్నందున ఇవి యన్ని యును నిరర్థకములని కొందరికైనను దెలియుట కొరకు నై వున్నది.

నేను ఇదివరకు ఒకటి రెండు చిన్నపొత్తములను వ్రాసి యుంటిని. అందు మొదటిది శ్రీ కూడలి సంగ మేశ్వర మహాత్మ్యం" రెండవది "సీతావిజయము". దీనిని వ్రాసి అచ్చున కిచ్చు సందర్భములో దీనివలన నేమి లాభ మని సంశయించి అర్జునునకు శ్రీకృష్ణునివలె

నాకును చెలికాడగు శ్రీ జంపాల వెంకటేశం బి. ఏ., గారితో యీవిషయమై ప్రస్తావించగా వారును కథా రూపములకన్న నీకు దెలిసినంతవరకు వేదాంతమును దేటతెల్లముగాను స్పష్టముగాను చదివినంతనే మనస్సున కెక్కునట్లుగాను నొక చిన్ని పొత్తము వ్రాయు మన శ్రీ కృష్ణార్జున సంవాద రూపమున నాకు దెలిసినంత వరకు "వేదాంతరత్నాకర" మను నీచిన్ని గ్రంథమును వ్రాసి అచల బ్రహ్మమైన శ్రీరామభద్రునకు సమర్పించితి. ఈగ్రంథమునగల వానియందుగాని వేరేగా గాని విశేషముగా దెలియ గోరువారు సంగం జాగర్లమూడి గ్రామమునకు విచ్చేసిన నాకు దెలసిన విషయములను మనవి జేయుటకు వేచియున్నాఁడ.

ఇట్లు భక్తజనవిధేయుఁడు,

కొత్త వీరభద్రయ్య.

శ్రీరామాయనమః.

వేదాంత రత్నాకరము.

శ్రీమదనంత కల్యాణగుణగణ విశిష్టుండును స్మరణ మాత్రసంతుష్టుండును సచ్చిదానంద స్వరూపకుండును నాదిమధ్యాంతరహితుండును నంతర్బహిర్వ్యాపకుండును యోగిజన హృజ్జేగీయమానుండును నశరీరుండును నైన భగవంతుండు మనుజరూపంబున నవతరించి ద్వారకాపురియందు సర్వజనులయుల్లంబుల గరగించుచు సర్వజనులను భ్రమింపజేయుచు నిత్యానంద సుఖమునం దోలలాడుచున్న బుత్త్రుని వినోదమందిరమునకరిగి కొమరునిచేతను గోడండ్రచేతను బూజింపబడి వారికిదీవనలిచ్చి వసుదేవుండిట్లనియె. పుత్త్రరత్నమా! నీచెల్లెలు సుభద్రను నర్జునుండొంటిగా రథముమీఁదం బెట్టుకొని పోయెను. ఆ యిందుముఖి యెటులనున్నదో

తెలియదు. నీవు చతురంగబలములతో వివిధవస్తువులం
గొని నీ బావమఱదులకును మేనత్తయైన కుంతీదేవికిని
మర్యాదలు జరిపించి సుభద్రకు బుద్ధిమాటలు జెప్పి వివిధ
వస్తువాహనముల నిచ్చి రమ్మనిన నా వాసుదేవుండును
మందస్మిత ముఖుండై జననీ జనకుల యిష్టమును
రుక్మిణీ సత్యభామలకుం దెల్పి వివిధవస్తువాహనములతో
రథారూఢుండై ద్వారకాపురి రాజమార్గంబున బోవు
చుండ నీ సుందర పురుషునిం జూచి పౌరులాశ్చర్యపడి
ఱెప్పలార్పక చూచువారును మావంటి కాములను
విరహాగ్నిం ద్రోచి పోదగునా యనువారును మరల
త్వరలో నచ్చునను వారును యీ సౌందర్యమును మనం
బున గీలుకొల్పి మూర్ఛాపరవశులగువారును నిగుడ
వైరాగ్యముతో ప్రాణాయామముచేత దృక్కులనిల్పి
నిశ్చేష్టితులగువారును నగుచుండగా దానువింద్రప్రస్థం
బునకుంబోవుచు దనరాక ధర్మసూనున కెఱిగించిన
నా పాండవాగ్రజుండు ఎదురేగి దోడ్కొనివచ్చి యుచి
తాసనమునం గూర్చుండ బెట్టి క్షేమముల విచారించి
పురుషోత్తమా! మా భాగ్యవశమున నీదర్శనమయ్యె

మేము ధన్యులమైతిమి మీరు ససైన్యముగా విచ్చేసిన గారణమేమన తావచ్చిన సమాచారముం జెప్పి తా దెచ్చిన వస్తువులనిచ్చి యంతఃపురములోనికిం బోయి తన మేనత్తయైన కుంతీదేవికి నమస్కరించి దీవనలుగైకొని ద్రౌపదీ సుభద్రలకు తా దెచ్చిన వస్త్రాభరణములనిచ్చి సుభద్రకు నీతివచనముల బోధించి చతురంగబలములను ధర్మరాజునకు కానుకగానిచ్చిన నంత ధర్మరాజుండు మహాత్మా! దేవర వారి కటాక్షముండువరకు చతురంగబలము లేలయని గీతిఙాంచి యతనితో ప్రియములాడుచు ధర్మాధర్మముల నెరుంగుచు గొన్ని దినములు గడపె నంత నర్జునుండు వకనాడా గోవిందుని జూచి మనమిరువురవిరావసంతకాలములో సౌఖ్యార్థముగ యమునానదీ ప్రాంతములందు విహరించి వత్తమురమ్మనిన నావాసుదేవుండును సమ్మతించి యిరువురకు భోజన వస్తువులను బరిచారకులను జాగ్రతపరచుకొని వడిగల తురగముల నెక్కిపోవుచు వన్యమృగముల గూల్చుచు గొలకులలో దిగి కలవపూలగోయుచు బంతములాడినీదుచు పున్నాగ వృక్షములక్రింద గూర్చుండుచు ఫలకు

సుమభరితంబులై మెరసిని చిగుటాకులు గల వృక్ష లతలను జూచుచు మాధుర్యఫలముల భక్షించుచుదేట చల్లని నీరు త్రావుచు సుగంధపూల గోసి యాఘ్రాణిం చుచు పోయి పోయి యమునానది ప్రదేశమును జేరి పగలెల్ల బూపొదరిండ్లయందును గ్రొద్దుకుంకిన పిదప భోజనానంతరమున యానదీసమీప సైకతభూమి మీద గూర్చుండి తాంబూలముజేయుచు నదీ తరంగముల మీద వ్రాలి చల్లగా వీచెడు మలయ మారుతమునకు నానందించుచు సరస సల్లాపము లాడుచు తనదొడ లపై శిరంబుంచి పవ్వళించిన వాసుదేవునిం జూచి అర్జునుండిట్లనియె. సఖా! దేవకీనందనా! తారాపతి నిష్కళంకముగా బ్రకాశించుచున్నాడు. నామనంబిపుడు నిర్మలముగానున్నది. ఏమార్గముచేత జన్మశూన్యమై మోక్షము సంభవించునో యామార్గం బెరింగించు మని ప్రార్థించెను. ఆభగవంతుండు వికసిత ముఖుండై కుంతీనందనునిం జూచి నేడు నీపలుకులు వినోదముగా నున్నవి. భగవదంశసంభూతులకుం దప్ప నితరులకు స్ఫుర ణకురాని దడిగితివి. నీకు తొలిజన్మమున నారాయణఋషి

సంసర్గముగలుగుటచే నీకది సన్నిహితమయ్యె. నీభాగ్యమేభాగ్యము. మోక్షమనగా విదేహకైవల్యము. అది తత్వయోగజ్ఞానులకేగాని యితరులకు సాధ్యముగాదు. మంత్ర యంత్ర తంత్రములును మతములును సాకారధ్యానంబును దారులోహాదిశిలలకు నామరూపంబులుగల్పించి పూజించుటయు తీర్థయాత్రలు సేవించుటయు గుళ్లుగోపురములు గట్టించుటయు వేషధారులైన బ్రాహ్మణులను పూజించుటయు మోక్షమార్గములుగావు. అర్చనవందనాది పూజలు సద్గురు బ్రహ్మమునకును ధ్యానము నిరాకారమైన యాత్మునకును గావించుటే మోక్షము. ఇది సులభముగా దెలుసుకొను మార్గముపదేశించెదను సావధానుండవై వినుమని ఇట్లుజెప్పదొడంగెను. పార్థా! విధికృతము దప్పించుకొనుట బ్రహ్మకును దరముగాదందురు. విధికృతమన వేదము. వేదములను నంతమొందించినదే వేదాంతము. అదియే ఉపనిషత్తు. వేదములు కర్మను మాత్రము దెలుపును.

వేదాంతము మోక్షమును దెలుపును. వేదాంతమునందు సాంఖ్యతారక అమనస్కములని మూడు పద్ధ

తులు. ఇందు అమనస్కమునందు మనస్సునిలుపుటకు తక్కినవి రెండును మార్గములు. అమనస్కమునందు నిల్చిన పిమ్మట నేవియును అవుసరముండదు. గాన మొదట సాంఖ్యతారకముల వాసనజూపి అమనస్కమును జెప్పెదను. సాంఖ్య మనశరీరమును గూర్చి చెప్పునది. శరీరమునకు తొమ్మిది కంతలు యేడుకమలములు నుండును. గుదస్థానమునందుగల కమలమునకు మూలాధారమని లింగస్థానమందుండు దానికి స్వాధిస్థానమని నాభిస్థానమందున్న దానికి మణిపూరక మని హృదయస్థానమందున్న దానికి అనాహత మని కంఠస్థానమందున్న దానికి విశుద్ధమని భ్రూమధ్యస్థానము నందున్న దానికి ఆగ్నేయమని బ్రహ్మగంధ్రమునకు సహస్రారమని చక్రముల పేర్లు. ఈచక్రములే భూలోక భువర్లోకాదిలోకములని బ్రహ్మవిష్ణుశివాది దేవతలని యందురు. వీటి నన్నిటిని సానుకూలముగా నెరిగినను నెరుగకున్నను జీవుడు తాను జేయు పని ఒకే విధముగా జేయును. అనగా వైద్యశాస్త్రమును సానుకూలముగా నెరింగిన పండితుడు ఆహారమును దిని యేవిధముగా జీర్ణింప

జేయునో యేమియు దెలియని శిశువు సహితము తాను దిన్న ఆహారమును అదే విధముగా జీర్ణింపజేయును. గాన విశేషముగా శారీరమునందలి భ్రిమను వదలి శరీరమే దేవాలయ మని అందుండు జీవుడే దేవుడని దెలసి భ్రమను గల్గించెడి సర్వమును వదలవలయును. నేను, నీవు బ్రహ్మవిష్ణుశివాదులు మాత్రమే గాక మనకు దోచెడు సర్వమును భ్రిమేయని సాంఖ్యమును దాటి తారకమును దెలియవలెననిన అర్జునుండు ఓ కృష్ణా, పరమాత్ముండవైన నీకంటె తారకమును బోధించు వారెవరు దానిని సెలవివ్వు మని వేడ కృష్ణుండు చెలికాడా, తారక మనగా సూక్ష్మవిచారణ. దానిని అపోద్యోతులచేత చూడవలెను. శరీరములో నుండి శరీరముచేత పనులు చేయించువాఁడు తారకబ్రిహ్మము. శరీరములో నున్నపుడు తారకమును తారకములో నున్నపుడు శరీరమును భ్రిమగల్గకుండుటకు తారకమును దాటి సులభోపాయముగ దెలుసుకొనుటకు దగ్గర త్రోవయైన అమనస్కమును సులభోపాయముగ దెలుసుకొను

మార్గము జెప్పెదను గాన అచంచలుడవై వినుమ జెప్పదొడంగెను.

అమనస్కమన కళలోని నిష్కళపరిపూర్ణస్వరూపమైన భగవంతునిలో తానున్న అణుమాత్రమైన భాగమని తెలుసుకొని తాను పరిపూర్ణమందు గలియుట. తాను గలియకున్న పరిపూర్ణవస్తువు పూర్తిగాక కొరత కలిగి యుండును. అట్లు తాను గలసిన పిమ్మట పరిపూర్ణుడైన వానికి మనస్సు వేరే లేనందున అమనస్కము.

దీనిని దెలిసికొనిన నీవున్ను, నేనున్ను ఒకటే గనుక నీవు అడుగుట నేను జెప్పుట లేదు. అయినప్పుడు నిత్యమైన ఈశ్వరస్వరూపము అనగా నాస్వరూపమును జీవుడవనుకొను నీకు దెలియవలెను. నేను అంతట నిండియున్న వాడను. నేను అన్నిటిని నాయందు నిండించుకొని వున్న వాడను. అనగా ఒక పూర్ణకుంభమునకు లోపలను వెలుపలను మధ్యను పూర్ణముగా నిండియుండువాడను. లోపల వెలుపల మధ్యను యేమియు లేని వాడను. నిర్గుణుడను. [illegible]

నిరాధారుఁడను నిర్మలుఁడను అచలుఁడను అణువుల లోను మహత్తులలోను నిండియున్నవాఁడను. అయిన యిట్టి నాయందు నీమనస్సును నిల్పి నీవు మనస్సు లేనివాఁడవై అమనస్కమనే వేదాంతమును దెలిసి నీవే కృష్ణుండవు గమ్మనిన చలించుచున్న మనస్సును నిగ్రహించి కృష్ణునియం దైక్యపరచి తానును కృష్ణుఁడై నిర్గుణుఁడై నిర్వికారుఁడై మాటాడక అచలస్వరూపమైన అర్జునునిజూచి కృష్ణుండిట్లనియె. అర్జునా! కదలమెదలక దారుస్వరూపమును బొందితివేల యని సరససల్లాపములాడ దొడంగినను మాటాడక పరిపూర్ణ స్వరూపము నొందియుండెను. అపుడు కృష్ణుండదిజూచి పరిపూర్ణానుభవము లేని కారణంబున గదాయని తానుమెల్లగా అర్జునునితొడలనుండి లేచి కరంబుకరంబునంబట్టి పార్థా! నీకింకను పూర్ణానుభవంబు గల్గులేదనిన విని నమస్కరించి పూర్ణానుభవంబు గలవారెట్లుందురనిన జెప్పదొడంగె. ఎవరికి దృఢమైనజ్ఞానము కలదో వారెన్నటికి మృతి జెందరు. ఎవరికట్టి జ్ఞానము లేదో వారుజీవించియు మృతులైనవారు. నాశహేతువగు

ప్రపంచభోగము సత్యమనియు శాశ్వతమైన సత్యస్వ రూపమైన చైతన్యమునందు నమ్మకముంచక అస్మృత మనియు దలచి ప్రపంచసుఖము లనుభవించువారి కేగాని నీవంటిజ్ఞానసిద్ధివడసిన భక్తులకు శరీరముచేత ప్రపంచ సుఖము లనుభవింపజేసినను దారువలెకదలకు న్నను నొకటియే యగును. సత్యమైనజ్ఞానమునుదెలసి అసత్యమైన కర్మల నేలజేయవలెననిన యధార్థమును దెలసినవారు యెట్లుజేసినను భాధకరము లేదుగాన సర్వజనహితమునకు అనగా కేవలము అసత్యములైన వేదముతే సత్యమనియు వేదకర్మమే పుణ్యమనియు నూహించక సత్యమైన వేదకర్మల నాచరించుచు ఫలితమునుకోరక ఈశ్వరార్పణగా శరీరమును ధరించి నందుకుగాను కర్మలజేయుదురు. జేసియువారు కర్మల నంటక అమనస్క ధ్యానపరులగుటచే ముక్తినేజెందెద రనిన అర్జునుండిట్లనియె. బావా భగవంతుడవైన నీవు అసత్యమైన ప్రపంచమేలగల్గించితివనెను. పార్థా, అసత్య ముండినగేగదా సత్యమిదియని దెలుసుకొనుట. అంతయు నిత్యమైన సత్యమేమైన యెడల సత్యాసత్యముల దెలియు

కెట్లు దెలుసుకొనువారెవరు. కృష్ణా నీవింతటి మాయ లవాడవని నీవేజెప్పకుండిన నేనెట్లుయెఱుంగగలను. ఎరిగియు మరలమరల నీమాయలలో మునుగుచునే యుంటిని. పూర్వమొకప్పుడు బ్రాహ్మణసేవ కర్తవ్య మనిజెప్పితివే. అపుడేల యట్లు అసత్యమును జెప్పితివి. పార్థా నేనెప్పుడును, అసత్యమును జెప్పువాడనుకాను. అప్పటికి నీకు పరిపూర్ణానుభవము లేని కారణమున బ్రహ్మజ్ఞానము కలిగి తామే బ్రహ్మమైనగాని బ్రాహ్మణులు కాజాలరని నీవు దెలుసుకొనలేకపోతివి. అట్టి బ్రాహ్మణులను సేవించక ఇపుడుమాత్ర మెట్లు ముక్తి గల్గును. నీవేల బ్రహ్మఋషియైన వశిష్టుడే వకసమయమందు భ్రమజెంది తనశిష్యుడైన త్రిశంఖ మహారాజు శరీరముతో ముక్తిజెందు నుపాయము జెప్పుమని వేడిన, రాజామావంటి తపస్సంపన్నులయిన బ్రాహ్మణ ఋషులకే గాక బ్రాహ్మణేతరుడవై రాజ్య మేలు మీవంటి రాజులకు ముక్తిగల్గునా యని పరిహాసించిన, రాజుమనంబున దిగులుజెంది మనధనంబెంత దినినను బ్రాహ్మణులు తిర్గి సహాయము జేయనొల్లరని యెంచి బ్రాహ్మణేతరుడై

త్రిశంకువంశమున బుట్టి ఋషులలో నెల్ల మేటియనిపించు కొని బ్రహ్మఋషియై యున్న విశ్వామిత్రమహర్షియొద్ద కుంజని జర్గిన వృత్తాంతంబంతయు నెరింగించిన ఈస్వల్ప కార్యమునకే నింతవగపేల నేనెరింగించెదనని బ్రహ్మ జ్ఞానోపదేశ మొనర్చి జీవన్ముక్తినొందించెను. బ్రహ్మ జ్ఞానమును బొందుటకు కులగోత్రములనవసరముగాని మనస్సంకల్పమవసరము. మనోనిశ్చయముచే నేకార్యము జేసినను నీడేరును. గనుక నీవేమియొనర్చినను అచంచల మనస్కుడవై కార్యమూనుము నేను సమస్తవస్తువులకును ఆదికారణంబైయుండువాడను నేనులేనిస్థావరముగానిజంగ మముగాని లేనేలేదు. అప్రాకృతంబులైన నామహిమలు అపరిమితములు. సత్యము అసత్యముగాను అసత్యము సత్యముగాను సర్వజనులకు దోచును. అందు శాశ్వత మైన సత్యమును గ్రహించుట దుర్లభమును అగును.

ఈ ప్రపంచనాటకమునకు నేనే సూత్రధారుం డను. నేను వినాప్రపంచ మేమియు లేనే లేదు. నేనూ రకుండిన ప్రపంచ మూరకుండును. గాన నీవీ సత్య మును దెలసి నీవున్ను ప్రపంచమున్ను లేనిదిగా భావించి

నన్ను బొందుము. అందుకుగాను దేహవాసన, జగ ద్వాసన, శాస్త్రవాసన, విడుపుము. దేహవాసన యనగా శరీరమునందు గలుగు వికారములు తనవని యెరుగునట్టి వాసన. అనగా తాను దేహముకంటె విల క్షణుడయ్యును నేను గంగాస్నానమువలన పరిశుద్ధుండ నైతినని శరీరగత ధర్మములను తనయం దారోపించు కొనుట. జగద్వాసన యనగా జగత్తుసత్యమనియు దాని యందుత్తమ ప్రవర్తకుల నడవడికతో పాటు తాను ప్రవర్తింపవలయు నను వాసన. శాస్త్రవాసన యనగా యదార్థమగు బ్రహ్మజ్ఞానమును దెలుపక అజ్ఞానవిష యక మగు కర్మము లందలి ధర్మములను తెలుపునట్టి వాసన. వీటివదలి నిత్యమైన నన్నుమాత్రము వదలకు మనిన అర్జునుం డిట్లనియె.

"హే కృష్ణా! అయదార్థము లగు ఈప్రపంచము. పంచభూతములు యదార్థమైన నీవలననే బుట్టెనుగా" యనిన కృష్ణుం డిట్లనియె. నావలన ఆకసము, ఆకాశము వలన వాయువు వాయువువలన అగ్ని అగ్నివలన జలము జలము వలన పృథివి పృథివి వలన ఓషధి

ఓషధి వలన అన్నం అన్నం వలన పురుషుడు గల్గినను స్వర్ణమువలన జేయుబడిన భూషణములయందు స్వర్ణబుద్ధిగల్గినపుడు కల్పితములైన నామరూపాత్మక వస్తువులు నశించి స్వర్ణమేనిలచినట్లు, పరమాత్మనైన నాయందు బుద్ధిని నిల్పినపుడు నాచే కల్పింపబడిన నామ రూపాత్మక ప్రపంచము నశించుచున్నది. అనంతరము నిల్చునది పరమాత్మనైన నేనొక్కడనే. దృశ్యమైన ప్రపంచమంతయు మిథ్యగా నెరింగి యదృశ్యమైన నన్ను మాత్రం నిత్యముగా నెరుంగుము. అటుపిమ్మట సర్వ వ్యాపకమైన పరబ్రహ్మవస్తువు నీవే యగుదువు గనుక నిన్ను నీవే తెలిసికొనదగుననిన అర్జునుడు కృష్ణా! నీయం దైక్యమగుటకిట్టి సులభోపాయముండ కొందరు స్నాన జపతపములను ఉపవాసములను గోముఖాది పద్మాసన ములను అపానవ్యాపారమందు ప్రాణవ్యాపారమును ప్రాణవ్యాపారమందు అపానవ్యాపారమును ప్రాణాపాన మార్గములను బంధించి ప్రాణయామమునందు ప్రాణ వాయువులను లఘింపించి యనేకసంవత్సరముల కొలది కష్టపడుదురుగదా వారిగతి యేమనిన కృష్ణుడు

పార్థా! వారలు నే జెప్పిన పరబ్రహ్మస్వరూపమైన నన్ను
దెలుసుకొనువరకు నెన్ని వేలసంవత్సరములు తపించినను
నన్ను బొందజాలరు. అవియన్నియు శరీర సాధకములగు
నేగాని జీవన్ముక్తి మార్గములు కాజాలవనిన అర్జునుండు
పులకాంకిత శరీరుండై నమస్కరించి నేనీవనంబున నేనుండి
నీస్వరూపమును ధ్యానించుచు జీవన్ముక్తి వడసెద. నీవు
ఇంద్రప్రస్థంబున కరిగి ధర్మరాజాదుల సంతసింపజేసి
ద్వారకకుం జనుమనిన, భగవంతుండు, సఖా నీవు లేక
నేనొక్కనిమేషంబైననుండగలనా భగవత్స్వరూపులమైన
మనము నెక్కడ నుండిననేమి, పరిపూర్ణస్వరూపమైన
నాస్వరూపము యీయడవియందుండి ఇంద్రప్రస్థంబున
లేకుండునా, మనకు కర్మతోనున్ను రాజ్యముతోనున్ను
అవసరము లేకున్నను, లోకానుగ్రహమందు ఆసక్తిచేత
కర్మకాండమునందు కోరికతో నొప్పునట్టి మనుష్యస
మూహమునకు సంతోషము కల్గించుటకున్ను లోకులు
దుర్మార్గప్రవర్తకులుగాకుండుటకున్ను ఫలమునుగోరక
సర్వకర్మలను మనమున్ను జేయవలెను జ్ఞానసిద్ధి వడసి
జేసిన కర్మలు తామరాకు నీళ్లనంటని విధమున జ్ఞానుల

నంటజాలవు. కర్మఫలాసక్తుడు కాక నిర్వికారమైన బుద్ధి వృత్తిచేత కర్మలను ఆచరించినను ఆ కర్మ ఫలముల చేతపూయబడడు. నేనున్ను ఈ భరతఖండమందు యుండవలయునని వున్నాను అట్లుండుట బుద్ధిని నిగ్రహించినేకాని ప్రేమపూర్వకముగా యుండుటకాదు ఇక్కడనాచేజేయవలసినవేవియు లేవు. బాహ్యవస్తువుయొక్క కూడిక లేని బుద్ధి వృత్తియందు బుద్ధి నిద్రజెందినవాని యొక్కస్థితిని పొందియుండును. అటువంటి వికార శూన్యమైన బుద్ధివృత్తిచేత పనులు జేయుచున్నాను. గనుక కర్మలవల్లనేను పూయబడిన వాడనుకాను. ఓయర్జునా! ఇంద్రియములవల్లనుండి ఇంద్రియజన్యమైన కర్మలవల్లనుండి ఆత్మయొక్క విభాగములందుతత్వమును తెలసినవాడు ఇంద్రియములు శబ్దాదివిషయములందు ప్రివర్తించుచున్న వేగాని తానుప్రివర్తించుటలేదని తలంచి ఆకర్మఫలములందు తానుచేరడు. ఇట్లు వికారశూన్యమైన బుద్ధిచేత కర్మలను జేయువాడు ఆకర్మఫలములతో చేరడు. మరిన్ని కొంచెము తెలిసినటువంటి బుద్ధిగలవారలను విచారింపగా ఈ వేదాంతశాస్త్రము మూర్ఖత్వమును పొం

దించును. గాన నీబ్రహ్మవిద్యను పరిపూర్ణముగా దెలిసి
కొనినచో నెక్కడనుండినను ఏమిపని జేసినను పరబ్రహ్మ
స్వరూపమునే పొందుదుము. అన్యవిద్య లనేకములు
దెలసికొని అడవియందు ముక్కుమూసుకొనినను ఇంటి
యందు రాజ్యమేలినను అవి నశించునవే యగుననిన
అర్జునుండు స్వామీ! వేషధారులగు మహాఋషుల
వేషముల వలనను గాయత్రాదిమంత్ర జపముల వల్లను
నేమి ప్రయోజన మని యడుగ అర్జునా! అనుభవము
లేని అన్యఋషివలె యడిగెద వేల బూటకఋషి వేషము
ధరించి మాపంచను బడి యుండి గాయత్రాది జపముల
జేయుచు మా సుభద్రచే నర్చనలనంది నీవు ఫలితమును
పొందలేదా? ఫలితమును పొందియు పరబ్రహ్మస్వరూ
పమును దెలియగల్గితివా? యటువంటి వేషధారులగు
మహర్షులెల్ల బొందు ఫలిత మట్లే యుండును. అనిన
అర్జునుడు స్వామీ! నావలెనే జ్ఞానోపదేశమును
బొందియు వైరాగ్యముచే కర్మలను జేయనని తిరిగి
మీవంటి పెద్దలచే దెలియబడి కర్మల నాచరించిన
వారెవరయినను గలరా యనిన, అర్జునా ఇట్లే పూర్వ

మనేకమంది వైరాగ్యము నొందియు తామరాకు నీళ్ళనంటని విధమున సంసారసుఖము లనుభవించిరి. వారల చారిత్రంబు జెప్పెదననిన అర్జునుండు బావా! అట్టి చారిత్రంబు గలిగియు ఇపుడు జీవించి యున్న వారుండిన వారి చారిత్రంబు జెప్పుమనిన శుకమహర్షి యొక్క చరిత్రము నీచరిత్రమునకు సమానమై ఇకమీాద నున్న జన్మముల నాశనమునకు కారణమై ప్రకాశించు చున్నదిగాన దాని వినుము. ఆశుకమహర్షి లోకసంచారముచేత స్వచ్ఛమైన అజ్ఞానరహితమైన ఆత్మస్వరూపమును ధరించి వేరొక సహాయమును లేక తానే మాటి మాటికి విచారించుకొని తానుగానే బుద్ధియందు బ్రహ్మవిచారణనొనర్చి తనమనస్సునందు కోరిక లేకపోవుటను పొంది ఆప్రకారము ఆత్మస్వరూపమును తెలిసికొనియు గురువులేని కారణమున పూజ్యమగు పరబ్రహ్మ వస్తువు సందు నెమ్మదిపొందక తాను తనంతటతానే తెలుసుకొనిన సద్వస్తువుకన్న వేరేదియు లేదని మనస్సునందు నమ్మకమునొందక మేరు పర్వతమున రహస్య ప్రదేశమందు కూర్చుండియుండిన తండ్రియగు వ్యాసునకు నమస్కరించి

ఓ వ్యాసమహాముని! ఎన్ని జన్మములకైనను వదలిపోక చుట్టుకొని వచ్చుచుండెడి సంసారము ఎందుకు గల్గినది అదియెట్లు నాశనము నొందు దీనిస్వరూపము జెప్పవమా? యన ఆవ్యాసులు జెప్పిన పరబ్రహ్మ స్వరూపమును విని ఇదితాను తెలిసికొని యున్నదేకాని వేరుగానుండునది గాదని తలచి మనస్సునందు లక్ష్యపెట్టక నిలచియుండగా వ్యాసులు శుకాభిప్రాయమెరిగి ఓపుత్రా నీప్రశ్న కుత్త రవుజెప్పుటకు నేనంతగా నెరిగినవాడనుకాను జనక మహారాజు యథార్థముగా జెప్పగలుగునుగాన వానిని పొంది నీసందేహమును నివర్తించుకొమ్మనెను.. అంత శుకుండు యాపర్వతము దిగి విదేహపురమున కరిగి తావచ్చిన కారణము జనకమహారాజునకు దెల్పుమని ద్వారపాలకులతో మనవిజేసెను. ఆసేవకులద్వారా జనకమహర్షి శుకుని సంగతి దెలిసికొని ఏడు దినములు ఏసంగతియుజెప్పక నూరకుండగా ఆశుకుడును భయము లేక అమనస్క భావము నొందియుండెను. అనంతరము ఆశుకునిరప్పించి అంతఃపురములోనుంచి యవ్వనస్త్రీల చేతను పదార్థములచేతను ఆశుకాచార్యులబుద్ధిని బరీ

ఉంచి ఆవల ఏడు దినములకు శుకమహర్షిని పిలిపించి సాష్టాంగ నమస్కారమొనర్చి సమస్తమైన జగత్కా-ర్యములను నిష్కళంకముగా బోగొట్టుకొనియు సమస్తమయిన కోరికలను పొందియు నీవు కోరదగినదేమి యున్నదో చెప్పుమా యని తన తండ్రినడిగిన విధముననే నడుగ యారాజు ఓ శుక మహాముని నీతండ్రివైన నటువంటి వ్యాసునిచే బలుకబడిన దేదో అదియే తప్ప భూమియందు వేరొకటి లేదు. గనుక నీవు గృహమున కరిగి గృహస్తుడవు కమ్మా యన ఓ జనక మహారాజా నాజ్ఞానబలముచే దెలిసికొని నదియు నాతండ్రి వలన తెలిసికొని నదియు జ్ఞానులలో శ్రేష్టుడవగు నీవలన దెలిసికొని నదియు శాస్త్రములయందు చూడబడినదియు నొకటియే యయ్యెను. గాన నిక సందియము లేదన, ఓ శుకాచార్యా! మన కన్నులకు కనబడెడి ఆకాశము మొదలుగాగల పంచభూతములే స్వరూపముగాగల ప్రపంచము లేనే లేదు. ఈ హేతువు వలన ఆత్మకంటె అన్యమగు దేహేంద్రియాది సంసారమునకు మృషాత్వమును ఆత్మ యొక్క సంశయముచేత కల్పింప

బడుటయును ఆత్మకు సంకల్పముచేత బంధమును సం
కల్పము లేకపోవుటచేత మోక్షమును గలుగును. గనుక
నీకు విషయ సుఖమే స్వరూపముగాగల దృశ్యవస్తువుల
యందు ఆశ లేక యున్నది. ఇప్పుడు పరిపూర్ణ చిత్తముగల
వాడవై పొందదగిన బ్రహ్మవస్తువును పొందితివి. ఇక మీద
ఈదృశ్య ప్రపంచములో దేనియందును చిక్కుపడవు. ఇక
సంశయింపక చనుమా యనిన సమస్త సంశయములను
వదలి జనకరాజు నాజ్ఞవడసి మేరు పర్వతము జేరి వివా
హామాడి సుఖంబున నిజపత్నీయుతుండై నలుగురు కొమ
రులను నొక పుత్రీరత్నమును గాంచి జీవన్ముక్తి నొంది
ఇప్పటికిని నున్నవాడనిన అర్జునుండు సంతసించి కృష్ణా
మట్టితో జేయబడిన కుండ కడవలను తెలసినవాడు మట్టి
యేయనుకొనినట్లు నీచేచేయబడిన ప్రపంచము నీవేయని
దెలియజెప్పితివి. నీవేయైన యీసర్వప్రపంచము తిరిగి
తిరిగి నీయందే లయము జెందుచుండగా యీ జ్ఞానవిద్య
నేల యభ్యసింపవలెనో దెల్పుమన ఈశ్వరుండు అర్జునా
ఈజ్ఞాన విద్య పూర్తిగా నెరిగిన పిమ్మటగదా సర్వము
నేనని దెలియునది. శరీరముండగనే యుక్తాయుక్తముల

దెలసి జీవన్ముక్తులగుటకు ఈవిద్యవినా వేరేదియు కాదని దెలియుమనిన అర్జునునందు మందస్మితముఖారవిందుండై భగవంతుండనైన నీవేజ్ఞానోపదేశముసర్వ నాసంశయము లుదీరకుంనునా ఇక నామనస్సున నేవిధమగున భయమును అనుమానమును లేదనిన కృష్ణుండు పార్థా మనమీయరణ్యంబున ప్రవేశించినదాదిగా రెండవపక్షంబును సఖంబరిగె, ధర్మరాజాదులు మనలగూర్చి యేమనుకొనుచుండిరో నీదినంబున నిక శయనించి హృదయంబున ఇంద్రప్రస్థంబున కరుగుదమనిన వల్లెయని యారాత్రి గడపి వుదయంబున నిత్యకృత్యంబులం దీర్చి తురగారూఢులై వనవినోదంబులం జూచుచు శుకపికశారికాది పులుగుల గీతంబుల నానందించుచు క్రమంబుగా ఇంద్రప్రస్థంబునకుం జని ధర్మరాజాదులకు నమస్కరించివారికి సంతోషము గలుగునట్లుగా ధర్మాధర్మములం దెలుపుచు నొక మండలంబుండి వారలచే సెలవునొంది అర్జున సహితముగా రథారూఢుండై ద్వారావతీ పురంబునకు విచ్చేసి దేవకీవసుదేవులను ఆనందింపజేయుచు రుక్మిణీ సత్యభామాప్రియుండై సర్వగోపగోపీజనంబులకును బ్రహ్మ…

గాది సర్వజనంబులకును సకలభూతములకును మనోభీష్టం బుగా కాలంబు గడపుచు పాండవకౌరవుల యుద్ధంబున తిరిగి అర్జునునకును గలిగిన సందియంబులంబాపితాను సారథియై దుష్టశిక్షణంబొనర్చి ధర్మజు నభిషిక్తుంగావించి సుఖంబున నిత్యానంద సుఖంబు లనుభవించుచుండెను.

గాన నోచదువరులారా! మతములు వ్యర్థములు ఏమతమందును దేవుని దర్శనము గలుగనేరను. దేవునకు నామరూపములు లేవు దారు పాషాణలోహాదిబొమ్మలను దేవులని భావింపకుడు. అనేకమంది వేదాంతమన బూటకమని భ్రమజెందుచున్నారు. కాని వేదాంత మార్గము సుఖకరముగాని కష్టమార్గము గాదు. సన్యాసి రూపములను పొందియుండిన దేహసన్యాసులనుజూచి భ్రాంతిపడకుడు. వారిమార్గము లభ్యాసమార్గములే కాని వారు వేదాంతులుగారు. వేదాంతులే యారూఢులు వారికి నియమములు లేవు. నియమములమాత్రి మిడువరు. వారికి భేదము లేదు. వారుగృహములనైనను అడవులనైనను నుందురు. సూక్ష్మములో మోక్షమని బరమరహస్యమే బట్టబయలనిదెలసి, కనిగ్రుడ్డియు,

విని చెప్పుదును, నొందక నీగ్రంథమును సానుకూలముగా జదువువారు జీవన్ముక్తి నొందుటకేమియు సంశయముండదు. వేదాంతము నాకనవసరమనివదలక నీగ్రంథమును చదువువారెవరైనను జీవన్ముక్తి నొందుదురు. ఈమార్గమును దెలిసియే ఋషులెల్ల జీవన్ముక్తినొంది ఇప్పటికిని జీవించియున్నవారు. ఈమార్గమెల్లరు దొరకుటకు దేవుడనుగ్రహించుగాకయని విరమించుచున్నాడను.

శ్రీ శ్రీ శ్రీ